## 771 శత్రువులు - చింతలందు ప్రార్థన

(దా॥కీ॥3)

పల్లవి:దేవా నను బాధించువారు లేచి యున్నారు - భువి యందు శత్రువులు నను చుట్టియున్నారు - అవనిలో బహు గేలి సేయుచు నన్ను చాటుచున్నారు. ॥దేవా॥

1. నీవే నాకు కేడముగాను - నా తల నెత్తిన బలశూరుడవని నా - అతిశయ కారణ భూతుడవని నీ శరణని నమ్మితి కరుణతో బ్రోవవే ॥నా దేవా॥
2. కంఠమెత్తి నే మొరలిడునపుడు - మింట నుండి నాకభయ మిచ్చితివి సందెట నన్ను చేర్చియుంటివి ఒంటరినై నీ కడ నుండగా ॥నా దేవా॥
3. నేను పండి నిద్రించుచుండగా - వేన వేరు శత్రువులు చుట్టగ నను - పన్నుగా గాచి నను దీవించితివి - వనయము నిను నే స్తుతియింతును ॥నా దేవా॥
4. వ్యాధులు - బాధలు, శోధనలు బహు - వ్యాకులములు పలు నను క్రమ్మియుండగా - మేదిన - దయయని నమ్మితిని నన్ను ఆదరమున నీ దయ చూపించిన ॥నా దేవా॥
5. జనక సుత శుద్ధాత్మకు మహిమయు - ఘనతయు స్తోత్రము నిరతంబును అనయముగా నీకే చెల్లును - తరములు నీకు మహిమౌ గాక ॥నా దేవా॥

- గోవాద దేవమణి

## 772 పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థన

పల్లవి: పరిశుద్ధాత్మ, పావన రూపుడా - నిత్యుడవగు ఓ దేవా - నిరతము నీ సంఘములో నుండెడు - పరమోన్నత జ్వాల

ఆది యందు నగాధ జలములందల్లాడిన దేవా - మేది నీ భక్తుల ఈవుల నొలగుచు సాక్షులనుజేసిన దేవా ॥పరి॥

1. ఆది భక్తులందరిని నడిపిన ఆత్మయౌ దేవ - సాధులగు ప్రక్తల బోధలు మాకిచ్చిన దేవ= ఆ మహా శూరత అతి ధైర్యంబులు - అతులిత జ్ఞానము తగు వివేకములొసంగిన దేవ - అనయము తెలియు - ఘన భయభక్తుల మా కిడిన దేవా ॥పరి॥
2. పెంతెకొస్తున భువికరుదెంచిన ప్రేమాయౌ దేవా - పరమునుండి ప్రత్యక్షుడవైతివి పొందిన భక్తులకు ప్రవచన వరములు పలు విధ భాషలు పరమాద్భుతములు పరగ నొసంగిన దేవా - పోయుము నీ కృప వరములతో ఇప్పుడు నీ సభ బలపడగా ॥పరి॥
3. ఆత్మ వరంబులు - ప్రేమా ఫలములు దయ చేసిన దేవా - ఆత్మ జ్ఞానము నీతి ఫలంబులు తేటగ మాకిమ్ము = నవ జీవతము నిర్మల భక్తియు నిత్య జీవము - నిహమున నే నమ్ము - నిరతమున సంఘములో మేము వరములతో పెరుగన్ ॥పరి॥
4. [1]ఆరుచున్నవి నీదు సంఘములు ఆత్మయౌ దేవా - ఓర్పుతో మా సంఘంబులందుండి నేర్పుతో నడిపించు ఎండిన శల్యములను గుమి గూర్చి - ఎలమిలి జీవింపను చేయు - పోయుము నీ సత్యాత్మాతో - సభలో నుజ్జీవము నొంద ॥పరి॥
5. ధన్య మరియ నావేశించి ప్రభు యేసుని మా కిచ్చి పుణ్య బోధలు దివ్యాద్భుత జీవితమును చూపి - ఘనుని సిలువ మరణ పునరుత్థానారోహణ ఫలములు చూపి పన్నుగ మాతో నజ సహకారియై జీవింపగ జేసి

- గోవాద దేవమణి

## 773 దైవ రాజ్యపు జీవితము ధన్య జీవితము

పల్లవి: ధన్య జీవిత మరయ రండి - మాన్యుడేసుని జీవిత నుండి - ఘనుడేసు బోధించెనండి - దివ్యమైన కొండ నుండి ॥ధన్య॥

1. ఆత్మయందు దీనులైన వారలే బహు ధన్యులండి - దైవ రాజ్యము వారిదటంచు - ప్రభుడు యేసే తెల్పినాడు సుండి॥ధన్య॥
2. పాపపశ్చాత్తాపంబొంది - పరగ దుఃఖము నొందెడు వారలు - ప్రభుని వలన నాదరణ నొంది పరమ సంతోషమున చేరెద రండి - ఇల సాత్వికులే ధన్యులండి దైవ సుతుడు సెలవిచ్చెనండి - నిహ లోకము స్వతంత్రించుకొని ధన్యులై జీవించెద రండి ॥ధన్య॥